Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | శనివారం 15.06.2024

DYNAMIC


## వర్షాల వాళ్ళ బడిపిల్లలకు ఇబ్బంది

తెలంగాణవీణ,జాతీయం



రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల హడావుడి కనబడుతుంది. ఎప్పటిలాగే ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. ఇంకా పురాతన భవనాలలోనే విద్యా బోధన కొనసాగుతుంది. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా సమస్యలు వెంటాడుతున్నాయి. భారీ వర్షం కురిస్తే పాఠశాలలకు సెలవులు ఇచ్చే పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు కనిస సౌకర్యాలు కరువు అయ్యాయి. తమసమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వం పాఠశాల్లో సమస్యలు తిష్టవేశాయి.

# తెలంగాణ రైతులకి రుణమాఫీపై త్వరలోనే శుభవార్త



తెలంగాణవీణ,హైదరాబాద్

రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..! రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త.. ఆగస్ట్ 15లోగా రైతు రుణమాఫీ చేస్తాం.. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. లక్షలాది మంది రైతులకు కచ్చితంగా రుణమాఫీ చేస్తాం.. అంటూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే.. ఇదే విషయం లోక్ సభ ఎన్నికల సమయంలో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.. సవాళ్లు.. ప్రతిసవాళ్లతో పొలిటికల్ తారస్థాయికి చేరుకుంది. ఆగస్ట్ 15లోగా రైతు రుణమాఫీ చేస్తాం.. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. లక్షలాది మంది రైతులకు కచ్చితంగా రుణమాఫీ చేస్తాం.. అంటూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే.. ఇదే విషయం లోక్ సభ ఎన్నికల సమయంలో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.. సవాళ్లు.. ప్రతిసవాళ్లతో పొలిటికల్ తారస్థాయికి చేరుకుంది.. అయితే.. గతంలో ఇచ్చిన మాటను.. హామీని పక్కగా.. ఆగస్టు 15లోపు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డి స్పీడును పెంచారు. రైతు రుణమాఫీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇప్పటికే.. అధ్యయనాలు.. సాధ్యాసాధ్యాలను పరిశీలించిన రేవంత్ రెడ్డి.. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపే రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.



## వేధిస్తే ఈ నంబర్‌కు కాల్ చేయండి..

మహిళలను, బాలికలను వేధింపులకు గురి చేస్తున్న పోకిరిలను వదిలిపెట్టే సమస్య లేదంటున్నారు పోలీసులు. మహిళలు బాలికలు నిర్భయంగా వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాచకొండ సిపి తరుణ్ తెలిపారు. బస్ స్టాండ్లు, రైల్వేస్టేషన్, మెట్రోస్టేషన్, స్కూల్, కాలేజీలు, బహిరంగ ప్రదేశాల్లో షీ టీమ్స్ మఫ్టీలో తిరుగుతూ ఆపరేషన్లు చేస్తున్నాయి. బాలికలను, మహిళలను వెంబడించి వేధించే పోకిరీలను సాక్ష్యాదారులతో పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తున్నారు. అంతేకాకుండా తల్లిదండ్రుల సమక్షంలోను కౌన్సిలింగ్ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## ఈ బిజినెస్ ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది



ప్రజల అభిప్రాయాల్లో, ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా వ్యాపారం చేసే వారి ఆలోచనలు మారుతున్నాయి. ఒకప్పటిలా మూస పద్ధతిలో కాకుండా వైవిధ్యమైన వ్యాపారాలను ప్రారంభిస్తూ భారీగా లాభాలను ఆర్జిస్తున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఉచితంగా పబ్లిసిటీ చేసుకుంటూ తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.. అయితే వ్యాపారం అనగానే భారీగా పెట్టుబడి, పెట్టాలనే ఆలోచనతో ఉంటాం. కానీ సరైన అవగాహన, వినూత్నంగా ఆలోచిస్తే తక్కువ బడ్జెట్‌లో కూడా మంచి వ్యాపారాలను ప్రారంభించవచ్చు. అలాంటి ఓ మంచి బిజినెస్ ఐడియా గురించి ఈరోజు తెలుసుకుందాం..ప్రస్తుతం మార్కెట్లో టమాటో పౌడర్‌కు డిమాండ్ పెరిగింది. టమాటో లేకపోతే ఏ వంట పూర్తికానీ పరిస్థితి. కొన్ని సందర్భాల్లో రూపాయి కిలోకి పడిపోయే టమాటో మరికొన్ని సందర్భాల్లో రూ. 50కి చేరిన సందర్భాలు కూడా చూసే ఉంటాం. ఇలాంటి సమయాల్లో టమాట పౌడర్‌ను ఉపయోగించే వారి సంఖ్య పెరుగుతోంది. అంతే కాకుండా ఈ టమాట పౌడర్‌ను రెస్టరెంట్‌లో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్‌లో కూడా ఉపయోగిస్తున్నారు. కాబట్టి ఈ బిజినెస్‌తో మంచి లాభాలు ఆర్జించవచ్చు.

## త్వరలో కాళీ కాబోతున్న బీఆర్ఎస్

తెలంగాణవీణ, హైదరాబాద్



గులాబీ పార్టీకి మరో టెన్షన్ మొదలైంది. మెజార్టీ ఎమ్మెల్సీలు హస్తం పార్టీలో చేరుతారన్న ప్రచారంతో బీఆర్ఎస్ పార్టీలో గుబులు మొదలైంది. త్వరలో మండలిలో బీఆర్ఎస్ ఖాళీ కాబోతుందా..? కారు పార్టీ సభ్యులు హస్తంవైపు చూస్తున్నారా? గులాబీ పార్టీలో ఉండే ఎమ్మెల్సీలు ఎవరు? పోయేదెవరు? ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశాలపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇప్పటికే అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ.. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటుకూడా గెలుచుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలు పార్టీమారుతున్నారన్న ప్రచారంతో గులాబీ పార్టీకి మరో టెన్షన్ మొదలైంది. మెజార్టీ ఎమ్మెల్సీలు హస్తం పార్టీలో చేరుతారన్న ప్రచారంతో బీఆర్ఎస్ పార్టీలో గుబులు మొదలైంది. గతంలో కాంగ్రెస్, టీడీపీ నుంచి కారెక్కిన వారంతా ఇప్పుడు హస్తం పార్టీ వైపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఓ ఎమ్మెల్సీ ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## పోలవరం ప్రాజెక్ట్ పై చంద్రబాబు కీలక నిర్ణయం



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఇరిగేషన్ అధికారులతో సమీక్షించిన చంద్రబాబు రాష్ట్రంలోని ప్రాజెక్టుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా పోలవరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారు. సోమవారం పోలవరం కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. పోలవరంతోపాటు మిగిలిన జలవనరుల ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. కేంద్రం నుంచి పోలవరంకు రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం.. నిర్దేశిత సమయంలోగా పోలవరంతోపాటు మిగిలిన ప్రాజెక్టులను పూర్తిచేయడానికి కసరత్తు చేస్తున్నారు. మరోవైపు పోలవరంపై ప్రత్యేకంగా శ్వేతపత్రం విడుదలకు టీడీపీ ప్రభుత్వం సిద్ధమవుతుంది.

## సినిమాలకు బ్రేక్ ఇస్తానని పవన్ కళ్యాణ్

* మంత్రిగా ఏపీ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ బిజీ అవుతారంటూ వార్తలు
* ఈ నేపథ్యంలోనే ఆయన సినిమాలకు గుడ్‌బై చెప్పనున్నారని వదంతలు
* తాజాగా ఇదే ప్రశ్న మెగా డాటర్ సుష్మిత కొణిదెలకు ఎదురైన వైనం
* పవన్ సినిమాలకు బ్రేక్ ఇస్తారు తప్పితే గుడ్‌బై చెప్పరని సుష్మిత క్లారిటీ

## వ్యవస్థల ప్రక్షాళనపై ఏపీ ప్రభుత్వం దృష్టి.. మారిన 'స్పందన' పేరు



* గత ప్రభుత్వం 'స్పందన' పేరుతో ప్రజల నుంచి వినతుల స్వీకరణ
* దానిని ఇకపై పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టంగా మార్పు
* అదే పేరుతో వినతులు స్వీకరించాలని కలెక్టర్లకు ఆదేశం

## మా సమయం లో 24 గంటల విద్యుత్ అందించాం అంటూ కెసిఆర్ లేఖ

తెలంగాణవీణ,హైదరాబాద్

తెలంగాణ గట్టు మీద విద్యుత్ అంశం సరికొత్త రగడను రాజేసింది. బీఆర్ఎస్ జమానాలో విద్యుత్ ఒప్పందాలపై రేవంత్ సర్కారు విచారణ కమిషన్ వేసి సంచలనం రేపితే, మాజీ సీఎం కేసీఆర్ తన వివరణతో మరో సంచలనానికి తెరదీశారు. అటు రేవంత్ సర్కారును, ఇటు విచారణ కమిషన్ తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ మేరకు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ రాశారు. 12 పేజీలతో లేఖ రాసిన మాజీ సీఎం కేసీఆర్.. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. తమ హయాంలో కరెంట్ విషయంలో గణనీయ మార్పు చూపించామని లేఖలో వివరించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామంటూ పేర్కొన్నారు. కమిషన్ చైర్మన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని ఆక్షేపించారు. చైర్మన్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని.. కమిషన్ విచారణపై కేసీఆర్ ఫైర్ అయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ వ్యవహరించిందని తప్పుబట్టారు. జూన్ 15లోగా సమాధానం ఇవ్వాలనుకున్నానని.. కానీ విచారణ నిష్పక్షపాతంగా లేదని అర్థమైందని లేఖలో చెప్పారు. తాను హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని భావించినట్లు వివరించారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి నరసింహారెడ్డి స్వచ్ఛందంగా వైదొలగాలని లేఖలో డిమాండ్ చేశారు.కాగా యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం విషయంలో విద్యుత్ విచారణ కమిషన్ ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో సమాధానం ఇచ్చారు కేసీఆర్. టెండర్ లేకుండా నామినేషన్ పద్ధతిన విద్యుత్ ప్లాంట్లు నిర్మించడం, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ వ్యవహారంపై కమిషన్ సమాచారం అడిగింది. విద్యుత్ శాఖకు సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ప్రశ్నించింది. ఇందుకు ఇవాళ్టి వరకు గడువు విధించింది. ఈ క్రమంలో సమాధానమిచ్చిన కేసీఆర్.. ఘాటు వ్యాఖ్యలు చేశారు.

